# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 138 క్రిష్ణా, గురువారం 12 - 02 - 2026 పేజిలు : 4 వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


## కష్టకాలంలో అండగా తోడునిలిచిన స్నేహితులు:



**ఏలూరు జిల్లా ముదినేపల్లి:::::క్రైం కౌంటర్ న్యూస్ ప్రతినిధి:::::**కష్టకాలంలో అండగా తోడునిలిచిన స్నేహితులు:::ముదినేపల్లి మండలం పెదపాలపర్రు గ్రామంలో ఈదర శోభనాద్రి మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1988వ సంవత్సరం 10వ తరగతి వరకు కలసి చదివిన తోటి మిత్రుడు కుటుంబ పరిస్థితులు బాగోలేనందున ఆపై ఉన్నత విద్యలు చదవలేక పోయిన బొడ్డపాటి భుజంగ వెంకట నరసింహారావు పేదరికంతో జీవిస్తూన్నాడని, తన తోటి ఆప్తమిత్రుడి తండ్రి వెంకట్రావు  అనారోగ్యం సమస్యతో గత కొన్ని సంవత్సరాలుగా భాదపడుతూ మరణించిన వార్త తెలిసి బ్రాహ్మణ కులము నకు చెందిన తమతోటి స్నేహితుడు  భుజంగ వెంకట నరసింహారావుకి అండగా నిలిచి  సంప్రదాయ బద్ధంగా శాస్త్రోక్తంగా దహన సంస్కారాలు,దశదిన కార్యక్రమాలు ఏదావిధిగా చేఇంచాలని మిత్రులందరూ ఒక్కటై  అండగా నిలబడి 75,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించి ధైర్యాన్ని నింపిన తోటి పూర్వపు విద్యార్థిని,విద్యార్థులు అండగా నిలబడి కార్యక్రమం శాస్త్రోక్తంగా నిర్వహించటానికి అండగా  తోటి మిత్రులు పెద్దరికంగా నిలబడిందుకు నేటి సమాజానికి, స్నేహానికి, ఆదర్శంగా,నిలువెత్తు నిదర్శనంగా నిలబడినందుకు, స్నేహానికి కులం,మతం,లేదని నిరూపించారని పెదపాలపర్రు గ్రామస్తులు  ప్రశంసల వర్షం కురిపిస్తూ, అభినందిస్తున్నారు

## వీరమ్మతల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలి

### ఎమ్మెల్యే బోడే ప్రసాద్



**ఉయ్యూరు, ఫిబ్రవరి 11 (క్రైం కౌంటర్ ప్రతినిధి) :** పెనమలూరు నియోజకవర్గం ఉయ్యూరు మండలం ఉయ్యూరు వీరమ్మతల్లి తిరునాళ్ళలో పెద్దముఠా కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి సంబరానికి ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బోడే ప్రసాద్,మాజీ ఎమ్మెల్సీ యలమంచిలి బాబూ రాజేంద్రప్రసాద్ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బోడే ప్రసాద్ మాట్లాడుతూ..., ఉయ్యూరు వీరమ్మతల్లి తిరునాళ్ళు రాష్ట్ర వ్యాప్తంగా ప్రాముఖ్యత పొందడానికి, అమ్మవారి అనుగ్రహం వలన ఎంతోమంది ప్రజలకు వారి వ్యాపారాలలో అభివృద్ధి, కుటుంబాలలో సమస్యలు పరిష్కారం కలగడం ప్రజలందరికీ ఉయ్యూరు వీరమ్మతల్లి ఇలవేల్పుగా ప్రాచుర్యం పొందడం జరిగిందని తెలిపారు. ప్రతి ఏటా 15 రోజుల పాటు,లక్షలాది మంది భక్తులు అమ్మవారి దర్శనం చేస్తుంటారని, ఎంతో భక్తిశ్రద్ధలతో పూజలు చేసే ప్రజలందరికీ ఆశీస్సులు అందచేస్తూ,వారికి ధైర్యాన్ని సంతోషాన్ని కలగచేస్తూ ప్రజల గుండెల్లో ఇలవేల్పుగా రాష్ట్ర వ్యాప్తంగా ఆదరణతో తిరునాళ్ళలో సంబరాలు చేసుకుంటూ ప్రజలందరూ ఉత్సాహంగా పండుగ వాతావరణాల్లో బంధుమిత్రులతో ఆనందాన్ని పంచుకుంటారని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక సేవల ఆధునికరణకు 5000 కోట్లు : ఎంపీ పుట్టా మహేష్ కుమార్



**ఏలూరు/ఢిల్లీ, ఫిబ్రవరి 11 (క్రైం కౌంటర్ ప్రతినిధి) :** రాష్ట్రాలలో అగ్నిమాపక సేవల విస్తరణ మరియు ఆధునికరణ అవసరాన్ని గుర్తించి 15వ ఆర్థిక సంఘం 5 వేల కోట్ల కేటాయింపులకు సిఫార్సు చేసినట్లు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ వెల్లడించారు. దేశంలో అగ్ని ప్రమాదాలు, వాటి నివారణకు ఏర్పరచిన అగ్నిమాపక భద్రత నిబంధనలపై ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్హా అడిగిన ప్రశ్నకు మంగళవారం లోక్ సభలో కేంద్రమంత్రి సమాధానం ఇచ్చారు. అన్ని రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల నుంచి వచ్చిన వివరాల ప్రకారం నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో అండ్
?(చీజ=దీ) రూపొందించిన డేటా ప్రకారం 2023 ఒక్క ఏడాదిలోనేహా హైదరాబాదులోనే దేశంలో మొత్తం 7,054 అగ్నిప్రమాదాలు నమోదవ్వగా 6,891 మంది మరణించారు, 284 మంది గాయపడ్డారు. అయితే, అగ్ని ప్రమాదాల నివారణ, భద్రతాచార్యలు అనేవి పూర్తిగా రాష్ట్రాలకు సంబంధించిన అంశం అని,హా విధానపరమైన విషయాలలో సలహాలు, మద్దతు ఇవ్వడం వరకే కేంద్ర ప్రభుత్వం పాత్ర పోషిస్తుందని అని కేంద్రమంత్రి స్పష్టం చేశారు. అగ్నిప్రమాదాల నివారణకు ముందస్తుగా తీసుకుంటున్న చర్యలు, ముఖ్యంగా ఆసుపత్రులు, వాణిజ్య సముదాయాలు, పారిశ్రామిక యూనిట్లలో అగ్నిమాపక భద్రత నిబంధనలపై జరిగిన సమీక్షహా వివరాలు కోరుతూ ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ప్రత్యేకంగా అడిగిన ప్రశ్నకు కేంద్రమంత్రి వివరంగా సమాధానం ఇచ్చారు. బ్యూరో ఆఫ ఇండియన్ స్టాండర్డ్ 2016లో "నేషనల్ బిల్డింగ్ కోడ్ ఆఫ్ ఇండియా (చీదీజ)"ని ప్రచురించిందని చెప్పిన మంత్రి ఇందులో భవనాలలో పొగ నిర్వహణ, విద్యుత్తు, అగ్ని ప్రమాద నివారణ సామగ్రి, భవన నిర్వహణ వ్యవస్థ, సెన్సార్లకు సంబంధించిన అనేక అంశాలు ఉన్నాయని పేర్కొన్నారు. రక్షణ కోసం నిబంధనలను ప్రమాణాలను స్పష్టంగా ఇందులో సూచించినట్లు తెలిపారు. అంతేకాకుండా నాగపూర్ లోని నేషనల్ ఫైర్ సర్వీస్ కాలేజ్ (చీఖీూజ)లో సబ్ ఫైర్హా ఆఫీసర్లు, స్టేషన్ ఆఫీసర్లు మరియు డివిజనల్ ఆఫీసర్లకు అగ్నిమాపక రక్షణలో ఆధునిక పద్ధతులపై క్రమం తప్పకుండా శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. నాగపూర్ విశ్వవిద్యాలయానికి అనుబంధంగాహా ఫైర్ ఇంజనీరింగ్ సైన్స్ లో నాలుగు సంవత్సరాల బీటెక్ డిగ్రీ ప్రోగ్రాం కూడా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. గత ఐదు సంవత్సరాల్లో చీఖీూజ నాగపూర్ లోహా మొత్తం 4,049 ఫైర్ సర్వీస్ అధికారులకు శిక్షణ ఇచ్చినట్లు, ?329 బిటెక్ ఇంజనీర్లు ఇక్కడినుంచి తయారైనట్లు మంత్రి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అగ్నిమాపక సేవలు విస్తరణ మరియు ఆధునీకరణ కోసం ఒక పథకాన్ని కూడా ప్రారంభించినట్లు చెప్పిన కేంద్ర మంత్రి ఈ పథకంలో కొత్త అగ్నిమాపక కేంద్రాలు ఏర్పాటు, రాష్ట్ర శిక్షణా కేంద్రాల బలోపేతం, అగ్నిమాపక కేంద్రాలలో సాంకేతికత అప్ గ్రేడ్ చేయడం వంటి అంశాలు ఉన్నాయని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కు కేంద్ర మంత్రి తెలియచేశారు.

## రైతు బజార్ ఆరోపణలపై విచారణ : యార్లగడ్డ



**గన్నవరం, ఫిబ్రవరి 11 (క్రైం కౌంటర్ ప్రతినిధి) :** గన్నవరం రైతు బజార్ లో అవినీతి జరుగుతుందంటూ వచ్చిన ఆరోపణలపై తక్షణమే విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అధికారులను ఆదేశించారు. గన్నవరం రైతు బజార్ లో దుకాణాల కేటాయింపులో అవినీతికి పాల్పడుతున్నట్లు, టమాట, దుంపల విక్రయాలు ఓ వ్యక్తి కనుసన్నల్లో జరుగుతున్నట్లు కొన్ని చానళ్లలో కథనం ప్రసారమైంది. సదరు ఛానల్ లో వచ్చిన కథనాలకు స్పందించిన ఎమ్మెల్యే యార్లగడ్డ రైతు బజార్ లో జరుగుతున్న కార్యకలాపాలపై ఆరా తీశారు. దుంపల విక్రయాల్లో అక్రమాలు జరుగుతున్నాయా లేదా అని అధికారులు, రైతులను అడిగి తెలుసుకున్నారు. సదరు ఛానల్లో వచ్చిన ఆరోపణలపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి నిజాలను నిగ్గు తేల్చాలని, అక్రమాలున్నట్లు తేలితే బాద్యులపై తగిన చర్యలు తీసుకోవాలని కృష్ణాజిల్లా మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులను ఆదేశించారు. రైతులు, వినియోగదారుల శ్రేయస్సు కోసం ఏర్పాటు చేసిన రైతు బజార్లలో అక్రమాలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. గన్నవరం నియోజకవర్గంలో అవినీతి, అక్రమాలకు చోటు లేదని, అక్రమాలను ఎట్టి పరిస్థితులను సహించేది లేదని యార్లగడ్డ హెచ్చరించారు. గన్నవరం రైతు బజార్ నిర్వహణలో ఏవైనా లోటుపాట్లు ఉంటే పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేసి పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

## అభివృద్ధి తట్టుకోలేక అవాస్తవాలు : చైర్మన్ గూడవల్లి

**ఎమ్మెల్యే యార్లగడ్డ ప్రతిష్టపై కుట్రలు...**
**ఆర్‌టీవీ, సాక్షి మీడియా అవాస్తవాలపై టీడీపీ నేతల ఆగ్రహం...**
**ఎమ్మెల్యే యార్లగడ్డ పేరుతో ప్రచారాలపై టీడీపీ ఫైర్...**
**బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్...**



**గన్నవరం, ఫిబ్రవరి 11 (క్రైం కౌంటర్ ప్రతినిధి) :** ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పేరును దుర్వినియోగం చేస్తూ ఆర్‌టీవీ సోషల్ మీడియా ఛానెల్ మరియు సాక్షి టీవీ ఛానెల్‌లో ప్రసారమైన అవాస్తవాలు, కట్టుకథలను తెలుగుదేశం పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. తక్షణమే ఆ వ్యాఖ్యలను ఉపసంహరించుకుని బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గన్నవరం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం గన్నవరంలో నిర్వహించిన మీడియా సమావేశంలో పలువురు టీడీపీ నాయకులు మాట్లాడారు. ఈ సందర్భంగా గన్నవరం వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ గూడవల్లి నరసింహారావు మాట్లాడుతూ..., పేదవారికి ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో ఇచ్చిన రికమండేషన్ లెటర్ ను దందాగా చూపించడం దురుద్దేశపూరితమని అన్నారు. ఆరోపణలు వచ్చిన వెంటనే దాన్ని నిలిపివేశారని, ఈ విషయం పది రోజుల క్రితమే ముగిసిందని తెలిపారు. "సూర్యుడిపై ఉమ్మితే అది వారిమీదే పడుతుందని అన్నారు. అబద్ధాలను ప్రచారం చేసే వారి కుట్రలు చివరికి వారినే దెబ్బతీస్తాయి," అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ విషయం పది రోజుల క్రితమే పూర్తిగా పరిష్కారమైందని తెలిపారు. అయినప్పటికీ పాత విషయాలను తవ్వి అబద్ధపు కథనాలు ప్రసారం చేయడం ఎమ్మెల్యే గారి వ్యక్తిగత ప్రతిష్ఠకు భంగం కలిగించాలనే రాజకీయ కుట్రలో భాగమని తక్షణమే ఉపసంహరించుకుని క్షమాపణ చెప్పాలని లేదంటే చట్టపరమైన చర్యలు చేపడతామని అనుచిత వ్యాఖ్యలు ప్రసారం చేసిన మీడియా ఛానెల్ వారిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మరియు మాజీ ఎంపిపి శ్రీమతి తులిమెల్లి ఝాన్సీ, మండల టీడీపీ అధ్యక్షుడు గూడపాటి తులసిమోహన్, ఏయంసి డైరెక్టర్లు కొండేటి వెంకటేశ్వరరావు, కానూరు శేషు మాధవి, పట్టణ టీడీపీ అధ్యక్షులు జాస్తి శ్రీధర్, నియోజకవర్గ తెలుగుమహిళా అధ్యక్షురాలు మేడేపల్లి రమ, తెలుగు రైతు నాయకులు గొంది నరేంద్రతో పాల్గొని మీడియా తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు గారి ప్రతిష్టను దెబ్బతీయాలనే ఉద్దేశంతో అవాస్తవాలు ప్రచారం చేస్తే సహించబోమని, తక్షణమే తప్పుడు వార్తలను ఉపసంహరించుకుని బహిరంగ క్షమాపణ చెప్పాలని టీడీపీ నాయకులు డిమాండ్ చేశారు.

# భక్తులు కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి వీరమ్మ తల్లి : ఎమ్మెల్యే యార్లగడ్డ

## వైభవంగా ఉయ్యూరు వీరమ్మ తల్లి తిరునాళ్లు...

## కుటుంబ సమేతంగా దర్శించుకున్న ఎమ్మెల్యే యార్లగడ్డ...



**ఉయ్యూరు, ఫిబ్రవరి 11 (క్రైం కౌంటర్ ప్రతినిధి) :** ఉయ్యూరు లో వెంచేసియున్న శ్రీ పారుపూడి కనక చింతయ్య వీరమ్మ తల్లిని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. తిరునాళ్ల వేడుకల్లో భాగంగా ఆయన తన కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావ్ మాట్లాడుతూ..., భక్తులు కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి వీరమ్మ తల్లి అని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ అన్నారు. ఉయ్యూరులో వీరమ్మ తల్లి తిరునాళ్లు 15 రోజుల పాటు అత్యంత వైభవంగా జరగడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే మరే ఇతర ప్రాంతంలోనూ ఇంత సుదీర్ఘ కాలం పాటు, ఇంత పెద్ద ఎత్తున తిరునాళ్లు జరగవని ఆయన గుర్తు చేశారు. రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, రాష్ట్రం సుభిక్షంగా విరాజిల్లాలని అమ్మవారిని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత బస్సు సౌకర్యం కారణంగా ఈ ఏడాది భక్తుల రాక గణనీయంగా పెరిగిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో భక్తులు తరలివస్తున్నారని, చరిత్రలో ఇదొక అరుదైన ఘట్టమని పేర్కొన్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం అన్ని శాఖల సమన్వయంతో పక్కా చర్యలు చేపట్టిందన్నారు. క్యూ లైన్లు, తాగునీరు, భద్రత వంటి అంశాల్లో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని సదుపాయాలను కల్పించినట్లు ఆయన వివరించారు.

# కొలిచే వారి కొంగు బంగారం శ్రీ వీరమ్మ తల్లి : వై.వి.బి.రాజేంద్ర ప్రసాద్





**ఉయ్యూరు, ఫిబ్రవరి 11 (క్రైం కౌంటర్ ప్రతినిధి) :** ఉయ్యూరు మున్సిపాలిటీ లోని కూరగాయల మార్కెట్ కమిటీ వారీ ఆధ్వర్యంలో జరిపిన శ్రీ వీరమ్మ తల్లి మొక్కుబడి ఉత్సవం కార్యక్రమాన్ని కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ రాజేంద్రప్రసాద్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..., అమ్మవారి తిరునాళ్లు దిగ్విజయంగా 14వ రోజుకి చేరుకోవడం సంతోషకరమైన విషయం అని, ప్రతి ఏటా లాగానే ఈ సంవత్సరం కూడా కూరగాయల మార్కెట్ వారి ఆధ్వర్యంలో అమ్మవారికి మొక్కుబడినీ చెల్లించుకోవడం శుభ పరిణామం అని రాజేంద్రప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జంపాన పూర్ణచంద్రరావు, ఏఎంసీ చైర్మన్ కొండా ప్రవీణ్, టౌన్ పార్టీ అధ్యక్షులు జంపాన గురునాథరావు, క్లస్టర్ ఇంచార్జ్ కూనపరెడ్డి వాసు, జంపన వీర శ్రీనివాస్, రాజుల పాటి ఫణి, చలపాటి శ్రీను, మురాల వెంకటేశ్వరరావు, తాతయ్య మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైజ్ నైపుణ్యంతో వన్ ఫ్యామిలీ - వన్ ఆంత్రప్రెన్యూర్ దిశగా అడుగులు..

## కొనసాగుతున్న సోలార్ టెక్నీషియన్ శిక్షణ..

## మహిళల ఉపాధిని విస్తృతం చేసే కార్యక్రమాలు..



**ఎన్టీఆర్ జిల్లా,గుంటుపల్లి,ఫిబ్రవరి 11(క్రైం కౌంటర్ బ్యూరో చీఫ్ సల్మాన్):** మహిళల ఆర్థిక స్వావలంబన సాధనలో భాగంగా ఇబ్రహీంపట్నం మండలం, గుంటుపల్లి రైజ్ కేంద్రం ద్వారా అందిస్తున్న నైపుణ్య శిక్షణ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమం ద్వారా మహిళలకు ఆధునిక నైపుణ్యాలు, వ్యాపార నిర్వహణ పాఠాలు, డిజిటల్ పరిజ్ఞానం అందిస్తూ స్వయం ఉపాధి అవకాశాలను విస్తరించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. మహిళల ఉపాధిని విస్తృతం చేసే సమగ్ర కార్యక్రమాల ద్వారా గ్రామీణ ప్రాంతాల మహిళలకు ప్రత్యేక శిక్షణలు, ఆర్థిక సహాయం, మార్కెటింగ్ మార్గదర్శకత అందిస్తున్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళల్లో వ్యాపార నైపుణ్యాల పెంపు, చిన్న మరియు సూక్ష్మ వ్యాపారాల స్థాపనకు ప్రోత్సాహం కల్పిస్తున్నారు. “వన్ ఫ్యామిలీ -- వన్ ఆంత్రప్రెన్యూర్” లక్ష్యంతో ప్రతి కుటుంబంలో కనీసం ఒకరిని వ్యాపారవేత్తగా తీర్చిదిద్దే దిశగా ఈ కార్యక్రమం ముందుకు సాగుతోంది. దీనివల్ల కుటుంబ ఆర్థిక స్థితి మెరుగుపడటమే కాకుండా, సమాజంలో మహిళల సాధికారతకు దోహదపడుతుంది. రైజ్ కేంద్రం ద్వారా నిరంతర శిక్షణ కార్యక్రమాల్లో భాగంగా బుధవారం సోలార్ టెక్నీషియన్ ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. ఈ రంగం ప్రస్తుతం వడివడిగా ముందుకెళ్తున్న నేపథ్యంలో స్వయం ఉపాధి అవకాశాలు విస్త్రతం కానున్నాయి.

# దేవుడంటే విశ్వాసం లేదు.. జగన్ అండ్ కో పై సీఎం చంద్రబాబు ధ్వజం

**క్రైం కౌంటర్ న్యూస్ ఫిబ్రవరి 11 :** అమరావతి: వైసీపీ అధినేత జగన్‌పై సీఎం చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్క తిరుపతిలోనే కాదని.. అన్ని దేవాలయాల్లోనూ జగన్ హయాంలో ఇష్టారాజ్యంగా వ్యవహరించారని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం అన్ని మతాలను గౌరవిస్తుందని స్పష్టం చేశారు. అన్ని మతాల సెంటిమెంట్లు ముఖ్యమన్న విషయాన్ని కూటమి నేతలు గుర్తుంచుకోవాలని సూచించారు. వైసీపీ హయాంలో రామ తీర్థంలో రాముడి తల నరికారని ఆగ్రహించారు.అసెంబ్లీకి అందరూ రావాల్సిందే..


ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు బుధవారం ఉదయం 10:00 గంటలకు ప్రారంభమైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఎన్డీఏ శాసనసభ పక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ‘అసెంబ్లీ సమావేశాలకు ప్రతి ఒక్కరూ ఉదయం 9:00 గంటలకు అందరూ హాజరు కావాల్సిందే. ఉదయం 9:00 గంటల నుంచి 10:00 గంటల వరకే ప్రశ్నోత్తరాలు ఉంటాయి. నేను ప్రతి ఒక్కటీ గమనిస్తూనే ఉన్నా.. కూటమి పక్షాల అధినేతలుగా ఉన్న మా మధ్య ఎలాంటి విభేదాలూ లేవు. మేమంతా ఐక్యతగా ఉన్నాం. అభివృద్ధే మా లక్ష్యం. 40 మంది టీడీపీ ఎమ్మెల్యేలను పిలిపించుకుని వారితో మాట్లాడి, వారి పనితీరును సమీక్షిస్తాం. మేం పరిష్కరించాల్సిన సమస్యలు ఏమైనా ఉంటే చెప్పండి’ అని చెప్పారు.

ప్రజలకు జవాబుదారీగా ఉండాలి..

టీడీపీ నేతలు ఇష్టం వచ్చినట్లు నోరుజారి మాటాడవద్దు సీఎం చంద్రబాబు దిశా నిర్దేశం చేశారు. ‘మనం 5 కోట్ల మంది ప్రజలకు జవాబుదారీ అనే విషయం గుర్తు పెట్టుకోవాలి. ప్రతి రోజు అందరూ అసెంబ్లీ కు రావాల్సిందే. గవర్నర్ ప్రసంగం నేను రెండున్నర గంటలు స్టడీ చేశాను. ఇప్పటివరకు మనం చేసిన అభివృద్ధి పనుల గురించి చర్చించాల్సిన అవసరముంది. జాతీయ రహదారులు మన రాష్ట్రంలో లక్ష కోట్ల రూపాయల పనులు జరుగుతున్నాయి. రైల్వేకు సంబంధించి రూ.90 వేల కోట్ల పనులు సాగుతున్నాయి. మీ నియోజకవర్గాలకు సంబంధించిన పనులేమైనా ఉంటే నా దృష్టికి తీసుకురండి. కేంద్ర ప్రభుత్వం.. మన రాష్ట్రం పట్ల చాలా పాజిటివ్‌గా ఉంది. విశాఖ స్టీల్ గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.450 కోట్లు నష్టంలో ఉంది. కానీ ఈ ఏడాది ఆ నష్టాన్ని పూరించి రూ.50 కోట్ల లాభంలోకి వచ్చింది’ అని అన్నారు.




# గన్నవరం భాజాపా ఆధ్వర్యంలో ఘనంగా పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ వర్ధంతి కార్యక్రమం



**గన్నవరం, ఫిబ్రవరి 11 (క్రైం కౌంటర్ ప్రతినిధి) :** జనసంఘ్ వ్యవస్థాపకులు, “అంత్యోదయ” కార్యక్రమానికి ఆద్యులు, “ఏకాత్మ మానవతా సిద్ధాంత” కర్త, భారతీయ జనతా పార్టీ మూల సిద్ధాంత నిర్మాత స్వర్గీయ పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ వర్ధంతి సందర్భంగా బుధవారం ఉదయం గన్నవరం మండలం భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు నీలం అశోక్ ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమార్ స్వామి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా స్టేట్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు నాదెండ్ల మోహన్, మహిళా మోర్చా స్టేట్ సెక్రటరీ కానూరు శేషు మాధవి, కురుమద్దాల ఫణి కుమార్, స్టేట్ విద్యుత్ సెల్ మల్లికార్జున రాజు, గన్నవరం మండలం వైస్ ప్రెసిడెంట్ అనిల్ కుమార్, నీటి సంఘం అధ్యక్షులు వెంకటేశ్వర రెడ్డి, గన్నవరం జనరల్ సెక్రటరీ వెంకటకృష్ణ, మండలం జనతా వారిది కో-కన్వీనర్ వెంకట బాలాజీ, యువ మోర్చా నాయకులు పాము సిద్ధు, గన్నవరం మాజీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, మండల ట్రెజరర్ అప్పల ఆనంద్, సీనియర్ నాయకులు కోటేశ్వరరావు, ఉంగుటూరు మాజీ అధ్యక్షులు రామకోటి, చంటిబాబు తదితర సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వాహనాల విస్తృత తనిఖీలు..

## హెల్మెట్ వాడకంపై వాహనదారులకు అవగాహన..





**ఎన్టీఆర్ జిల్లా,ఇబ్రహీంపట్నం,ఫిబ్రవరి 11(క్రైం కౌంటర్ డెస్క్):** ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో విజయవాడ సీపీ రాజశేఖర్ బాబు ఆదేశాలు మేరకు ట్రాఫిక్ డీసీపీ షరీనా బేగం,ట్రాఫిక్ ఏసిపి రామచంద్ర రావు పర్యవేక్షణలో ట్రాఫిక్, సివిల్ పోలీసులు ఆధ్వర్యంలో విస్తృతంగా వాహన తనిఖీలు చేపట్టారు. ఎక్కడికక్కడ వాహనాలు తనిఖీలు చేస్తూ జరిమినాలు విధిస్తున్నారు. అలాగే ఓవర్ లోడ్ తో వెళ్లే వాహనాలను ఆర్టీవో అధికారులతో కలిసి వాహన తనిఖీలు నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలపై వాహనదారులకు అవగాహన కల్పించారు. హెల్మెట్ లేకుండా రోడ్డుపైకి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ తప్పకుండా హెల్మెట్ ధరించి రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ డివిజన్ ఏసీపీ దుర్గారావు, ఇబ్రహీంపట్నం సీఐ చంద్రశేఖర్, ఆర్ ఐ కృష్ణ, ఆర్ ఎస్ ఐ లక్ష్మణరావు,మరియు పోలీస్ సిబ్బంది పాల్గున్నారు.

# గవర్నర్ ప్రసంగం అవాస్తవాలు కల్పితాలతో నిండిన డొల్ల పత్రం అని షర్మిల విమర్శ

**క్రైం కౌంటర్ న్యూస్ ఫిబ్రవరి 11 :** రాష్ట్ర బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా గవర్నర్ చేసిన ప్రసంగం పూర్తిగా డొల్లగా అవాస్తవాలు కల్పితాలతో నిండి ఉందని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విమర్శించారు. ఎన్నికల మ్యానిఫెస్టోకు కొన్ని మెరుగులు దిద్ది చదివినట్లుగా ఉందని రాష్ట్ర అభివృద్ధిపై కూటమి ప్రభుత్వానికి ఎలాంటి దశ దిశ లేదని ఆమె ఎద్దేవా చేశారు. 19 నెలల పాలన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే గవర్నర్‌తో పచ్చి అబద్ధాలు చెప్పించారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వానికి పాలనపై విజన్ గానీ విజ్ఞత గానీ లేవని సుపరిపాలన సమతూకం మచ్చుకైనా కనిపించడం లేదని దుయ్యబట్టారు.సూపర్ సిక్స్ హామీలు సూపర్ ఫ్లాప్ అయ్యాయని షర్మిల విమర్శించారు. రూ. 33 వేల కోట్లతో వాటిని అమలు చేస్తున్నామని చెప్పడం పూర్తిగా బూటకమని అన్నారు. నిరుద్యోగులకు నెలకు రూ. 3 వేలు ఇస్తామన్న నిరుద్యోగ భృతి హామీ అడ్రస్ లేకుండా పోయిందని తల్లికి వందనం కింద 20 లక్షల మంది విద్యార్థులను అన్నదాత సుఖీభవ కింద 40 లక్షల మంది రైతులను మోసం చేశారని ఆరోపించారు. మెగా డీఎస్సీని దగా డీఎస్సీగా మార్చారని గోడ క్యాలెండర్లు మారుతున్నా జాబ్ క్యాలెండర్ మాత్రం రావడం లేదని విమర్శించారు. కోటి మంది మహిళలకు నెలకు రూ. 1500 ఇచ్చే ఆడబిడ్డ పథకానికి దిక్కులేదని కానీ 5 లక్షల మంది మహిళలను

3లో

# ఏపీ అసెంబ్లీలో వైసీపీ వాకౌట్..

## 11 నిమిషాల్లోనే మాజీ సీఎం జగన్ బయటకు..



**క్రైం కౌంటర్ న్యూస్,** అమరావతి,, ఫిబ్రవరి 11: ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు బుధవారం ఉదయం 10:00 గంటలకు ప్రారంభమయ్యాయి. సభ ఆరంభమైన కాసేపటికే వైసీపీ సభ్యులు అసెంబ్లీ నుంచి వాకౌట్ చేశారు. మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సహా వైసీపీ ఎమ్మెల్యేలంతా 11 నిమిషాల వ్యవధిలోనే అసెంబ్లీ నుంచి బయటకు వెళ్లిపోయారు. తిరుమల లడ్డూ గోవిందా, గోవిందా అంటూ లాబీల్లో నినాదాలు చేశారు. ఈ సమయంలో జై జగన్ అనే నినాదాలని వైసీపీ సభ్యులు చేయగా.. నినాదాలు చేయొద్దని జగన్ వారించినట్లు తెలుస్తోంది. జగన్ చెప్పిన వినకుండా మరింత బిగ్గరగా సభ్యులు అరిచారు. సరిగ్గా 10 గంటలకు అసెంబ్లీలోకి వైసీపీ సభ్యులు వెళ్లి.. కేవలం 11 నిమిషాల పాటు నినాదాలు చేసి వైసీపీ సభ్యులు బయటకు వచ్చారు. వైసీపీ

ప్రారంభమైన వెంటనే..

ఏపీ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైన వెంటనే ప్రతిపక్షం, అధికార పక్షాల మధ్య వాగ్వాదం చోటుచేసుకున్నట్లు సమాచారం. కీలక అంశాలపై చర్చకు అవకాశం ఇవ్వలేదని ఆరోపిస్తూ వైసీపీ సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. సభలో తమకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదని, ప్రజా సమస్యలను ప్రస్తావించడానికి అనుమతి ఇవ్వలేదని వైసీపీ సభ్యులు పేర్కొన్నారని సమాచారం. దీంతో వారు ఆగ్రహం వ్యక్తం చేస్తూ వాకౌట్ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. 11 నిమిషాల్లోనే బయటకు..

సభ ప్రారంభమైన కేవలం 11 నిమిషాల్లోనే జగన్‌తో పాటు వైసీపీ సభ్యులు సభను వీడటం చర్చనీయాంశమైంది. అసెంబ్లీ చరిత్రలో ఇంత తక్కువ సమయంలో వాకౌట్ చేయడం హాట్ టాపిక్‌గా మారింది. వైసీపీ నేతల ప్రకారం.. ప్రజా సమస్యలపై చర్చకు అవకాశం ఇవ్వకపోవడం ప్రజాస్వామ్య విరుద్ధమని పేర్కొన్నారు. తమకు సరైన సమయం కేటాయించకుండా సభను ముందుకు నడపడం తగదని అన్నారు. అలాగే ప్రభుత్వ విధానాలపై ప్రశ్నలు అడగకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. సభలో తమ స్వరాన్ని వినిపించుకునే అవకాశం లేకపోవడంతో వాకౌట్ చేయడం తప్ప మరో మార్గం లేదని అభిప్రాయం వ్యక్తం చేశారు.

అధికారపక్ష స్పందన..అధికార పక్షం వైసీపీ వాకౌట్‌ను రాజకీయ డ్రామాగా అభివర్ణించినట్లు సమాచారం. సభలో చర్చకు సరైన సమయం కేటాయించామని, అవసరంలేని వివాదం సృష్టించడమే లక్ష్యంగా ప్రతిపక్షం వ్యవహరిస్తోందని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై చర్చకు ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగానే ఉందని, సభను సజావుగా నడిపించడమే తమ ఉద్దేశమని అధికార పక్షనేతలు స్పష్టం చేసినట్లు తెలుస్తోంది.

అసెంబ్లీ వెలుపల నినాదాలు..

అసెంబ్లీ నుంచి వైసీపీ సభ్యులు వాకౌట్ చేసిన అనంతరం అసెంబ్లీ వెలుపల వైసీపీ సభ్యులు నినాదాలు చేశారు. 'జై జగన్' అంటూ మద్దతుదారులు, ఎమ్మెల్యేలు ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో కాసేపు అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పోలీసులు, భద్రతా సిబ్బంది అప్రమత్తంగా ఉండి పరిస్థితిని నియంత్రించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. రాబోయే రోజుల్లో అసెంబ్లీ సమావేశాలు ఎలా సాగుతాయన్నది ఆసక్తికరంగా మారింది. ప్రతిపక్షం మరిన్ని నిరసనలు చేపట్టే అవకాశాలు ఉన్నాయని ప్రచారం జరుగుతోంది.

# పవన్ కల్యాణ్ ఫొటో ఉంటే మీకొచ్చిన బాధేంటి.



**క్రైం కౌంటర్ న్యూస్ ఫిబ్రవరి 11 :** ప్రభుత్వ కార్యాలయాల్లో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఫొటో ప్రదర్శిస్తే.. మీకొచ్చిన బాధేంటి.. అంటూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ పిటిషనర్‌ను ప్రశ్నించారు. దీంతో మీకేంటి సమస్య అంటూ.. ఆ పిటీషన్ ను కొట్టివేశారు. ఆంధ్రప్రదేశ్ లోని ప్రభుత్వ కార్యాలయాల్లో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఫోటోలు ప్రదర్శించడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు కొట్టివేసింది. విజయవాడకు చెందిన విశ్రాంత ఉద్యోగి ఏము కొండలరావు ఈ పిటిషన్ దాఖలు చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఉప ముఖ్యమంత్రి ఫోటో పెడితే మీకొచ్చిన బాధేంటని పిటిషనర్‌ను ప్రశ్నించిన.. సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ పిటిషన్‌ను కొట్టివేస్తున్నట్లు పేర్కొంది. ఉప ముఖ్యమంత్రి పదవికి రాజ్యాంగ హోదా లేదని, 12వేలకు పైగా సచివాలయాల్లో ప్రదర్శించడం ద్వారా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని పిటిషనర్ వాదించినా, ధర్మాసనం ఆ వాదనలను తిరస్కరించింది. విజయవాడకు చెందిన విశ్రాంత రైల్వే ఉద్యోగి ఏము కొండలరావు వేసిన పిటిషన్‌పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్య బాగ్చి, జస్టిస్ ఎన్‌వీ అంజారియాలతో కూడిన ధర్మాసనం మంగళవారం విచారణ జరిపింది.. అంతకుముందు పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. రాజకీయ ప్రభావాన్ని చాటిచెప్పుకోవడానికి ప్రజాధనాన్ని ఉపయోగించకూడదని సుప్రీంకోర్టు చెప్పిందని.. అని వాదించారు. ఆ వాదనలను తిరస్కరిస్తూ ధర్మాసనం పిటిషన్‌ను కొట్టివేసింది. అయితే.. ఇదే విషయంపై కొండలరావు ముందుగా ఏపీ హైకోర్టులో పిల్ వేశారు. హైకోర్టు దాన్ని కొట్టేయడంతో ఆ తీర్పును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ వేయగా.. దీనిని ధర్మాసనం కొట్టివేసింది

# నాసిరకమే! శ్రీవారి నైవేద్య దినుసులూ

### వైసీపీ హయాంలో సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తుల పేరుతో వినియోగం

### నాణ్యతపై పోటు సిబ్బంది చెప్పినా.. పట్టించుకోని నాటి పాలకులు, అధికారులు

### కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత సరఫరాదారుల సమక్షంలో పరీక్షలు

### ఆయా పదార్థాల్లో మలినాలు ఉన్నాయని నివేదికలో నిర్ధారణ

**క్రైం కౌంటర్ న్యూస్,** తిరుపతి, ఫిబ్రవరి 11 వైసీపీ హయాంలో తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వినియోగమే కాదు.. చివరకు శ్రీవారికి సమర్పించే నైవేద్యం తయారీలోనూ నాసిరకం దినుసులు ఉపయోగించారు. సేంద్రియ పంట ఉత్పత్తుల పేరుతో నాణ్యత లేని దినుసులు, పదార్థాలను అన్నప్రసాదాల తయారీలో వాడారు. అయితే వాటితో ప్రసాదాల తయారీ వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని, అదో రకమైన వాసన వస్తోందని పోటు సిబ్బంది అధికారులకు ఫిర్యాదు చేసినా.. ఎవరూ పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఓ కమిటీ వేసి, సరఫరాదారుల సమక్షంలో పరీక్షలు నిర్వహించారు. ఆయా పదార్థాలు నాసిరకంగా ఉన్నట్లు గుర్తించి.. 2024 సెప్టెంబరు నుంచి తిరిగి సాధారణ పదార్థాల ద్వారానే శ్రీవారికి నైవేద్యం తయారు చేస్తున్నారు. 2021 ముందు వరకు సాధారణంగానే..శ్రీవారికి నిత్యం వివిధ రకాల అన్నప్రసాదాలు నైవేద్యంగా సమర్పిస్తారు. 2021 ముందు వరకు రైతులు సాధారణంగా పండించే పదార్థాలనే వినియోగిస్తూ వచ్చారు. అయితే యుగ తులసి గోసేవా ఫౌండేషన్ చైర్మన్, టీటీడీ బోర్డు మాజీ సభ్యుడు శివకుమార్ విజ్ఞప్తి మేరకు సేంద్రియ ఉత్పత్తులను ప్రసాదంగా నివేదించేందుకు అప్పటి అధికారులు నిర్ణయించారు. రైతుల నుంచి సేకరించేందుకు కమిటీ వేయాలని 2021 జూన్ 19న పాలకమండలి లో నిర్ణయించారు. యుగ తులసి గో సేవా ఫౌండేషన్ తొలుత ఒక నెల బియ్యం, నెయ్యి, బెల్లం సరఫరా చేసింది. ఆ తర్వాత సేవా (సొసైటీ ఫర్ అవేర్‌నెస్ అండ్ విజన్ ఆన్ ఎన్విరాన్‌మెంట్) సంస్థ ద్వారా దినుసులు, పదార్థాలు సేకరించి టీటీడీకి అందించారు. ప్రసాదాల తయారీకి అవసరమైన వస్తువులను ఇచ్చేందుకు సిద్ధమని అమలాపురం ప్రాంతానికి చెందిన శ్రీ శ్రీనివాస సేవా ట్రస్టు సంస్థ 2021 అక్టోబరు 29న టీటీడీకి లేఖ రాసింది. ఇందుకు బదులుగా రూ.10 లక్షలు విరాళంగా చెల్లించిన దాతలకు ఇచ్చే ప్రత్యేక సౌకర్యాలు తమకు కల్పించాలని ట్రస్టు ప్రతినిధులు కోరారు. దీనిపై చర్చించిన నాటి బోర్డు సానుకూల నిర్ణయం తీసుకుంది. అయితే ఆయా సేంద్రియ ఉత్పత్తుల నాణ్యతపై ఫిర్యాదులు వచ్చినా పక్కనబెట్టింది.

వండుతున్నప్పుడు అదో వాసనసేంద్రియ పదార్థాల ద్వారా ప్రసాదం తయారీలో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని, వాసన అదో రకంగా వస్తోందని పోటు సిబ్బంది చెప్పినా నాటి పాలకమండలి, అధికారులు పట్టించుకోలేదు. దీంతో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత 2024 ఆగస్టు 22న అధికారులకు ఒక వినతిపత్రం అందించారు. సేంద్రియ ఉత్పత్తుల నాణ్యత బాగా లేదని పేర్కొన్నారు.



ఈ ఉత్పత్తుల ద్వారా ప్రసాదం తయారు చేయడం వల్ల టీటీడీకి అప్రతిష్ట వస్తుందని స్పష్టం చేశారు. సేంద్రియ పదార్థాల ద్వారా ప్రసాదాల తయారీ సరికాదని ఆలయ ప్రధాన అర్చకుడిగా పనిచేసిన రమణదీక్షితులు ఆక్షేపించారు. ఆరోపణలపై కమిటీ.. పరీక్షలుకూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తుల నాణ్యతపై సమగ్ర విచారణకు టీటీడీ ఉన్నతాధికారులు 2024 సెప్టెంబరు 5న కమిటీని నియమించారు. ప్రసాదాల తయారీకి నెయ్యి, బియ్యం, బెల్లం ఇతర సరుకులకు సరఫరాదారుల సమక్షంలోనే 2024 సెప్టెంబరు 6న ఎస్వీ విశ్వవిద్యాలయంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్ సైన్స్‌లో ప్రాథమిక పరీక్షలు నిర్వహించారు. ఈ పదార్థాల్లో గణనీయమైన శాతంలో మలినాలున్నట్లు 2024 సెప్టెంబరు 17న ఇచ్చిన నివేదికలో స్పష్టం చేశారు. దీంతో 2024 సెప్టెంబరు నుంచి తిరిగి సాధారణ పదార్థాల ద్వారానే శ్రీవారికి నైవేద్యం తయారు చేస్తూ వచ్చారు.నాడు భక్తులకు సరిగా అందని నైవేద్యంవైసీపీ హయాంలో సేంద్రియ పదార్థాలు సరిపడా అందుబాటులో లేకపోవడంతో నాడు నిత్యకట్ల ప్రసాదాలు మాత్రమే తయారు చేశారు. రోజూ 29 నుంచి 32 అర సోల గంగాళాలు, గురువారం మాత్రం 91 సోలాల గంగాళాల్లో ప్రసాదాలను తయారు చేశారు. వీటి వల్ల గురువారం 25,250, ఇతర రోజుల్లో 7,250 మంది భక్తులకు మాత్రమే ఆలయం లోపల ప్రసాదాలందేవి. ఇప్పుడు అదనంగా 64 అర సోల గంగాళాల్లో ప్రసాదం తయారీ వల్ల గురువారం 42,500, ఇతర రోజుల్లో 24,750 మంది భక్తులకు ప్రసాదాలు అందిస్తున్నారు.

# నెయ్యి ట్యాంకర్ల నుంచి లంచాలు..

### తిరుచానూరు మార్కెట్ కమిటీ ఉద్యోగిపై వేటు

### వైష్ణవి డెయిరీ లావాదేవీలపై లోతైన విచారణ



**క్రైం కౌంటర్ న్యూస్,** తిరుపతి, ఫిబ్రవరి 11 : తిరుచానూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ కాంట్రాక్టు ఉద్యోగి తంబూరు రాధాకృష్ణపై వేటు పడింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో టీటీడీకి వెళ్లే నెయ్యి ట్యాంకర్ల నుంచి లంచాలు తీసుకున్న వ్యవహారంలో ఆయన్ను ఉద్యోగం నుంచి తొలగించారు. ఈ మేరకు తిరుచానూరు మార్కెట్ కమిటీ కార్యదర్శి హరికిషోర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. రాధాకృష్ణ వైసీపీ హయాంలో ఆరు నెలల వ్యవధిలోనే టీటీడీకి భోలేబాబా డెయిరీ సరఫరా చేసిన నెయ్యి ట్యాంకర్ల నుంచి రూ.3.68 లక్షలు లంచంగా వసూలు చేశాడు. తిరుపతిలోని అలిపిరి చెక్ పాయింట్ వద్ద మాటు వేసి ఈ దందా నడిపాడు. అసలుకు అలిపిరి చెక్ పాయింట్ వద్ద వ్యవసాయ మార్కెట్ కమిటీకి చెక్‌పోస్టు లేదు. అయినా రూ.లక్షలు వసూలు చేసిన రాధాకృష్ణ ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన వాచ్‌మెన్‌గా నియమితుడైన ఓ చిరుద్యోగి. భోలేబాబా డెయిరీ కమీషన్ ఏజెంట్ పీపీ శ్రీనివాసన్ డెయిరీలో రాధాకృష్ణకు ఇచ్చిన లంచాల వివరాలు సిట్ కంటబడ్డాయి. సిట్ నివేదిక నేపథ్యంలో వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఇప్పటికే తిరుచానూరు మార్కెట్ కమిటీ కార్యదర్శి జానకిరామ్‌ను సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే.

వైష్ణవి డెయిరీపై విచారణకు ఆదేశం

మరోవైపు తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలం పునబాక వద్ద ఉన్న వైష్ణవి డెయిరీ ఉత్పత్తుల రవాణాకు సంబంధించిన లావాదేవీలపై వ్యవసాయ మార్కెటింగ్ శాఖ లోతైన విచారణకు ఆదేశించింది. సిట్ నివేదికతో ఇప్పటికే ప్రాథమిక విచారణ చేపట్టిన అధికారులు ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు. 2023 నవంబరు 21 నుంచి 2024 జూలై 3 వరకు వైష్ణవి డెయిరీ నుంచి వ్యవసాయ మార్కెటింగ్ శాఖకు సెస్ తదితర పన్నుల కింద రూ.57.38 లక్షలు చెల్లింపులు జరిగినట్టు పేర్కొన్నారు.

ఆ ఐదేళ్లలో నెయ్యి కొనుగోళ్ల వివరాల కోసం లేఖ

వైసీపీ ప్రభుత్వ హయాంలో ఐదేళ్ల పాటు టీటీడీకి నెయ్యి సరఫరా చేసిన డెయిరీలు వ్యవసాయ మార్కెట్ కమిటీలకు సక్రమంగా సెస్ చెల్లించాయా? లేదా అన్నదానిపై తాజాగా వ్యవసాయ మార్కెటింగ్ శాఖ దృష్టి సారించింది. ఆ క్రమంలో 2019-2024 మధ్య చేపట్టిన నెయ్యి కొనుగోళ్ల వివరాలు కోరుతూ టీటీడీకి లేఖ రాసింది.

# గవర్నర్ ప్రసంగం అవాస్తవాలు కల్పితాలతో నిండిన డొల్ల పత్రం అని షర్మిల విమర్శ

పారిశ్రామికవేత్తలుగా మారుస్తున్నామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు.రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు ఎత్తును 41.15 మీటర్లకు తగ్గించి దానిలో జీవం తీశారని షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు. సంజీవని లాంటి ఆరోగ్యశ్రీని యూనివర్సల్ హెల్త్ పాలసీ పేరుతో చంపేశారని1.43 కోట్ల కుటుంబాలకు వైద్యాన్ని అందని ద్రాక్ష చేశారని మండిపడ్డారు. రూ. 13 లక్షల కోట్ల పెట్టుబడులు, 20 లక్షల ఉద్యోగాలు అనేవి అభూత కల్పనలని కొట్టిపారేశారు. రాజధాని అమరావతికి చట్టబద్ధత అంటూ డ్రామాలు ఆడుతున్నారే తప్ప చేతల్లో అది కనిపించడం లేదని అన్నారు. కిలో రూపాయికి టమాటోఉల్లి అమ్ముకుంటున్న రైతులను పట్టించుకోకుండా, మార్కెట్ ఇంటర్వెన్షన్ ద్వారా ఆదుకున్నామని చెప్పడం దారుణమని ఆమె పేర్కొన్నారు.ఈ సందర్భంగా వైసీపీ అధినేత జగన్ వైఖరిపైనా షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రజలు ఓట్లేసి గెలిపించింది ఒక్కరోజు మురిపెం కోసం కాదని, మైకు ఇస్తేనే మాట్లాడతా అని మారం చేయడానికి అసెంబ్లీకి పంపలేదని అన్నారు. జగన్ తన సొంత అజెండాను పక్కనపెట్టి, ప్రజా అజెండాతో సభకు వెళ్లి అధికార పక్షాన్ని నిలదీయాలని హితవు పలికారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలపై హామీలపై సభావేదికగా పోరాడాలని సూచించారు. శాసనసభకు వెళ్లే దమ్ము, ధైర్యం లేకుంటే జగన్ తన ఎమ్మెల్యేలతో సహా రాజీనామా చేయాలని షర్మిల సవాల్ విసిరారు.

# సినిమా



## బ్యూటీ విత్ బ్రెయిన్స్..

తెలుగు ఇండస్ట్రీలో ఒకప్పుడు గ్లామర్ ప్రపంచానికి, చదువుల లోకానికి మధ్య చాలా పెద్ద అగాథమే ఉండేది. సినిమాలు ఎంచుకుంటే చదువును పక్కన పెట్టాల్సిందే అనుకునేవాళ్లు. కానీ నేటి తరం హీరోయిన్లు ఆ పాత ఆలోచనలను పూర్తిగా చెరిపేస్తున్నారు. బ్యూటీ విత్ బ్రెయిన్స్ అనే మాటకు నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తూ.. అటు వెండితెరపై స్టార్ డమ్ అనుభవిస్తూనే, ఇటు ఉన్నత విద్యలో గోల్డ్ మెడల్స్ సాధిస్తున్నారు. షూటింగ్ షెడ్యూల్స్, విదేశీ ప్రయాణాలతో ఎంత బిజీగా ఉన్నా సరే.. తమ చదువులను మాత్రం అస్సలు అశ్రద్ధ చేయడం లేదు. ఈ తరం హీరోయిన్లు కేవలం నటనకే పరిమితం కాకుండా డిగ్రీలు, పీజీలు, చివరికి డాక్టరేట్లు కూడా పూర్తి చేస్తూ అందరినీ ఆశ్చర్యపరుస్తున్నారు. ఈ జాబితాలో ముందుగా చెప్పుకోవాల్సింది లేటెస్ట్ సెన్సేషన్ శ్రీలీల గురించి. వరుస సినిమాలతో క్షణం తీరిక లేని షెడ్యూల్ ఉన్నప్పటికీ.. ఆమె తన ఎంబీబీఎస్ చదువును ఎక్కడా ఆపలేదు.

షూటింగ్ బ్రేక్స్‌లో, క్యారవాన్‌లో సమయం దొరికినప్పుడల్లా ఆన్‌లైన్ క్లాసులు వింటూ, సెట్స్ లోనే పుస్తకాలు చదువుతూ ఎంతో డెడికేషన్ చూపించారు. ఆ కష్టానికి ప్రతిఫలంగా తాజాగా ఆమె డాక్టర్ పట్టా అందుకున్నారు. ఇప్పుడు ఆమె అధికారికంగా క్వాలిఫైడ్ డాక్టర్. ఇటీవల ఆమె తన డిగ్రీని స్వీకరిస్తున్న వీడియో సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అయ్యింది. గ్లామర్ ప్రపంచంలో ఉంటూనే ఇంతటి కఠినమైన కోర్సును పూర్తి చేయడం నిజంగా గ్రేట్ అని నెటిజన్లు ప్రశంసిస్తున్నారు. శ్రీలీల మాత్రమే కాదు, మన టాలీవుడ్ లో డాక్టర్ కమ్ యాక్టర్ల సంఖ్య గట్టిగానే ఉంది. ప్రస్తుతం వరుస ఆఫర్లతో దూసుకుపోతున్న మీనాక్షి చౌదరి కూడా వృత్తి రీత్యా వైద్యురాలే. ఆమె బ్యాచిలర్ ఆఫ్ డెంటల్ సర్జరీ పూర్తి చేశారు. కేవలం చదువు మాత్రమే కాదు, క్రీడల్లోనూ ఆమెకు మంచి ప్రవేశం ఉంది. హర్యానా తరపున స్టేట్ లెవెల్ స్విమ్మర్‌గా, బ్యాడ్మింటన్ ప్లేయర్‌గా రాణించారు. డెంటల్ డాక్టర్‌గా చదువు పూర్తయ్యాకే ఆమె మోడలింగ్, సినిమాల వైపు అడుగులు వేశారు.

ఇక అందరి ఫేవరెట్ సాయి పల్లవి గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. జార్జియాలో ఎంబీబీఎస్ పూర్తి చేసిన ఆమె, డాక్టర్ అయ్యాకే నటనను ఫుల్ టైమ్ కెరీర్‌గా మార్చుకున్నారు. ఇప్పటికీ ఆమెను అభిమానులు ప్రేమగా 'డాక్టర్ సాయి పల్లవి' అనే పిలుస్తుంటారు. భవిష్యత్తులో సినిమాలు మానేస్తే ఆసుపత్రి పెట్టుకుని సేవలందిస్తానని ఆమె చాలా సార్లు చెప్పారు. వీళ్ళ బాటలోనే మరికొందరు తారలు కూడా నడుస్తున్నారు. సీనియర్ హీరో రాజశేఖర్ పెద్ద కుమార్తె శివాని కూడా వైద్య విద్యను పూర్తి చేసింది. తండ్రి లాగే ఈమె కూడా డాక్టర్‌గా రాణించాలని ఆశ పడుతుంది. అనుకున్నట్లుగానే ఎంబిబిఎస్ పూర్తి చేయడమే కాదు.. ప్రాక్టీస్ కూడా చేస్తుంది శివానీ. ఓ వైపు సినిమాలు చేస్తూనే.. మరోవైపు తన ప్రొఫెషనల్ కెరీర్‌పై కూడా ఫోకస్ చేస్తుంది.

అలాగే ఉమామహేశ్వర ఉగ్రరూపస్య సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకున్న తెలుగమ్మాయి రూప కొడువాయూర్ కూడా వృత్తి రీత్యా డాక్టరే కావడం విశేషం. సినిమాల్లో బిజీగా ఉన్నప్పటికీ ఆమె తన వైద్య వృత్తిని గౌరవిస్తారు. ఇక స్టార్ డైరెక్టర్ శంకర్ కుమార్తె, హీరోయిన్ అదితి శంకర్ కూడా ఈ డాక్టర్ల జాబితాలోకే వస్తారు. వీళ్లంతా గ్లామర్ ఫీల్డ్ లో ఉంటూనే, సమాజానికి సేవ చేసే వైద్య వృత్తిని కూడా అభ్యసించి యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు. కేవలం వైద్య రంగమే కాదు, న్యాయశాస్త్రం, సైకాలజీ వంటి ఇతర రంగాల్లోనూ మన హీరోయిన్లు సత్తా చాటుతున్నారు. బలగం సినిమాతో అందరి మనసులు గెలుచుకున్న కావ్య కళ్యాణ్ రామ్ ఒక లాయర్ అని చాలా తక్కువ మందికి తెలుసు. పూణేలోని ప్రఖ్యాత సింబయాసిస్ లా స్కూల్ నుంచి ఆమె న్యాయశాస్త్రంలో పట్టా పొందారు. ఇక ఉప్పెన బ్యూటీ కృతి శెట్టి సినిమాల్లో నటిస్తూనే సైకాలజీ కోర్సును చదువుతున్నారు. అలాగే మ్యాడ్ సినిమాతో క్రేజ్ తెచ్చుకున్న శ్రీ గౌరీప్రియ డిజిటల్ మార్కెటింగ్ చేస్తూనే సంగీతంలోనూ శిక్షణ తీసుకున్నారు. ఇలా నేటి తరం హీరోయిన్లు చదువు, సినిమా.. ఇలా రెండింటినీ బ్యాలెన్స్ చేస్తూ దూసుకుపోతున్నారు.

సినిమాలతో పాటు చదువుల్లోనూ టాప్ మన హీరోయిన్లు.. బ్యూటీ విత్ బ్రెయిన్స్.. శ్రీలీల మెడిసిన్ అయిపోయింది.. డిగ్రీ కూడా తీసుకుంది.. అలా చదువుతో పాటు సినిమాలు చేస్తున్న హీరోయిన్లు చాలా మంది ఉన్నారు మన దగ్గర





## ఆరోగ్యానికి ఆరోగ్యం.. బలానికి బలం..

ఆయుర్వేదం, ఆయుష్షును గురించి తెలిపే ప్రాచీన భారతీయ వైద్య విధానం.. ఆహారాన్ని ఔషధంగా, ఔషధాన్ని ఆహారంగా పరిగణిస్తుంది. దీనికి ఉత్తమ ఉదాహరణ నువ్వుండలు.. నువ్వులు, బెల్లంతో కలిపి తయారుచేసే ఈ లడ్డూలు ఎన్నో సమస్యలను దూరం చేస్తాయి.. నువ్వుండలు చిన్నవిగా కనిపించినా, వీటి ఆరోగ్య ప్రయోజనాలు విస్తృతమైనవని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. ఏ సీజన్‌లోనైనా నువ్వుండలు శరీరానికి సహజమైన పోషకాలను అందిస్తూ, అనేక ఆరోగ్య సమస్యల నుండి రక్షణ కల్పిస్తాయి. బెల్లం నువ్వుండలు మంచి పోషకాహారం.. ఇవి కాల్చిన నువ్వులు, బెల్లం కలిపి చేసే సాంప్రదాయ, ఆరోగ్యకరమైన తీపి వంటకం. ఇది కాల్షియం, ఐరన్, యాంటీఆక్సిడెంట్లకు మంచి మూలమని.. దీనిని పెద్దవాళ్లు నుంచి చిన్న పిల్లల వరకు అందరూ తినవచ్చు..

నువ్వుండల ప్రయోజనాలు..

రోగనిరోధక శక్తి బలోపేతం: శీతాకాలంతోపాటు.. అన్ని కాలాల్లో ఇన్ఫెక్షన్లు సర్వసాధారణం. నువ్వుండలు రోగనిరోధక శక్తిని గణనీయంగా పెంచుతాయి. వీటిలో జింక్, ఐరన్, కాల్షియం వంటి ముఖ్యమైన ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి రోగనిరోధక కణాల ఉత్పత్తికి సహాయపడతాయి. జింక్ టీ కణాల పనితీరును మెరుగుపరుస్తుంది. ఆయుర్వేదం ప్రకారం, నువ్వులు బృంహణకరం (పోషకమైనవి), బల్యం (బలాన్ని పెంచేవి), వాత-కఫ దోషాలను సమతుల్యం చేస్తాయి.

శరీరానికి సహజమైన వెచ్చదనం: నువ్వుండలు శీతాకాలపు చలి నుండి రక్షణ కల్పిస్తాయి. నువ్వులలోని ఆరోగ్యకరమైన కొవ్వు ఆమ్లాలు, ముఖ్యంగా పాలిఅన్‌శాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్స్, శరీరంలో మెటబాలిక్ హీట్‌ను ఉత్పత్తి చేస్తాయి. శరీరాన్ని లోపల నుండి వెచ్చగా ఉంచుతాయి. ఆయుర్వేదం నువ్వులకు వేడి గుణం ఉందని చెబుతుంది.. అంటే అవి శరీరంలో వేడిని పెంచుతాయి. నువ్వుల నూనెను గోరువెచ్చగా చేసి పాదాలకు మర్దనా చేయడం కూడా స్థానిక రక్త ప్రసరణను పెంచి, చలిని తగ్గిస్తుంది.

బలమైన ఎముకలు, కీళ్ల ఆరోగ్యం: నువ్వులు మొక్కల ఆధారిత కాల్షియంకు అద్భుతమైన మూలం.. ఎముకల నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తాయి. వీటిలో ఉండే మెగ్నీషియం, భాస్వరం ఎముకల సాంద్రతను పెంచి, ఆస్టియోపోరోసిస్ వంటి సమస్యలను నివారిస్తాయి. ముఖ్యంగా మహిళలకు నువ్వుండలు ఎముకల ఆరోగ్యానికి చాలా ముఖ్యమైనవి. ఆయుర్వేదం నువ్వులను అస్థి పోషక గుణం కలిగినవిగా వర్ణిస్తుంది. నువ్వుండలు కీళ్ల ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తాయి. వీటిలోని యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు, ఒమేగా ఫ్యాటీ యాసిడ్స్ కీళ్ల వాపును, నొప్పుల తీవ్రతను తగ్గిస్తాయి. నువ్వుల నూనెతో మర్దనా చేయడం వాత దోషాన్ని తగ్గించి కీళ్లకు బలాన్నిస్తుంది.

మెరుగైన జీర్ణ ఆరోగ్యం: శీతాకాలంలో మలబద్ధకం, అజీర్తి సాధారణ సమస్యలు. నువ్వుండలలో కరిగే, కరగని ఫైబర్ అధికంగా ఉంటుంది. కరగని ఫైబర్ మలాన్ని మృదువుగా చేసి సులభంగా విసర్జనకు సహాయపడుతుంది. కరిగే ఫైబర్ పేగుల్లో మంచి బ్యాక్టీరియా పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. ఆయుర్వేదం నువ్వులకు అనులోమన గుణం ఉందని చెబుతుంది. ఇది వాతాన్ని క్రిందికి కదిలించి మలబద్ధకాన్ని నివారిస్తుంది.

చర్మానికి, కణాల ఆరోగ్యానికి: నువ్వుండలు యాంటీ ఆక్సిడెంట్లకు నిలయం. ఇవి వృద్ధాప్య ఛాయలను అరికట్టి చర్మాన్ని తాజాగా ఉంచుతాయి. నువ్వులలోని సెసమిన్, సెసమాలిన్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్‌తో పోరాడి కణాల నష్టాన్ని తగ్గిస్తాయి. ఆయుర్వేదం ప్రకారం, నువ్వులకు రసాయన గుణం ఉంది. ఇది సప్త ధాతువులను (రస, రక్త, మాంస, మేదో, అస్థి, శుక్ర) పరిపుష్టం చేస్తుంది. నువ్వుల నూనెను చర్మానికి రాసుకోవడం వల్ల యవ్వనపు బిగుతుదనం వస్తుంది

గుండె ఆరోగ్యం, శక్తి: నువ్వుల్లోని ఆరోగ్యకరమైన కొవ్వులు, ముఖ్యంగా ఒలిక్ యాసిడ్, రక్తంలో చెడు కొలెస్ట్రాల్ (ఎల్డీఎల్) స్థాయిలను తగ్గించి, రక్త నాళాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఆయుర్వేదం నువ్వులు రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయని చెబుతుంది. కార్బోహైడ్రేట్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు తక్షణ -- నిరంతర శక్తిని అందించి, రోజంతా చురుకుగా ఉంచుతాయి.

రక్తహీనత నివారణ: రక్తహీనతతో బాధపడేవారికి నువ్వుండలు ఒక అద్భుతమైన పరిష్కారం. నువ్వులలో అధికంగా ఉండే ఐరన్ హిమోగ్లోబిన్ ఉత్పత్తికి సహాయపడి, శరీరంలో ఆక్సిజన్ సరఫరాను మెరుగుపరుస్తుంది. నల్ల నువ్వులు రక్త వర్ధకంగా పనిచేస్తాయని ఆయుర్వేదం పేర్కొంటుంది.

నువ్వుండలు కేవలం ఒక రుచికరమైన స్వీట్ లాంటి పదార్థం కాదు.. అవి రోగనిరోధక శక్తి, ఎముకల ఆరోగ్యం, జీర్ణ శక్తి, గుండె ఆరోగ్యం, రక్తహీనత నివారణ, శరీరానికి వెచ్చదనం అందించే శక్తివంతమైన ఆయుర్వేద ఔషధం.. ఈ ప్రాచీన ఆహారపు అలవాటు మన పూర్వీకుల ఆరోగ్యం వెనుక ఉన్న రహస్యాన్ని తెలియజేస్తుంది. ఆధునిక ఆహార నియమాల వెంట పరుగులెత్తే బదులు, మన సాంప్రదాయంలో ఉన్న ఈ అద్భుతమైన నువ్వుల్లాంటి పదార్థాన్ని తిరిగి జీవితంలో భాగం చేసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చంటున్నారు ఆరోగ్య నిపుణులు.. వీటిని ఎప్పుడైనా.. ఏ సమయంలోనైనా తినవచ్చంటున్నారు.

## వచ్చాడయ్యో పోటుగాడు.!

ఫిబ్రవరి 15న కొలంబో వేదికగా జరగనున్న భారత్, పాకిస్థాన్ హై వోల్టేజ్ టీ20 పోరుకు రంగం సిద్ధమైంది. గత కొద్ది రోజులుగా ఈ మెగా ఫైట్‌పై నెలకొన్న సందిగ్ధతకు తెరదించుతూ, ఐసీసీ గట్టి హెచ్చరికలతో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఎట్టకేలకు మెడలొంచింది. ఐసీసీ నిబంధనలను తోసిపుచ్చడంతో చేసేది లేక పాక్ జట్టు బరిలోకి దిగేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ నేపథ్యంలో పాక్ కెప్టెన్ సల్మాన్ అలీ అఘా చేసిన వ్యాఖ్యలు క్రీడా వర్గాల్లో ఆసక్తిని పెంచాయి. గతంలో ఆసియా కప్‌లో ఎదురైన ఘోర పరాజయాలను గుర్తు చేసుకుంటూనే, ఈసారి మాత్రం టీమిండియాపై విజయం సాధిస్తామని సల్మాన్ అలీ అఘా ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుతం తమ జట్టులో ఉన్న సమతుల్యత, ఆటగాళ్ల అద్భుతమైన ఫామ్ తమకు ప్రధాన బలమని నొక్కి చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పాక్ అభిమానులకు ఈ విజయంతో కానుక ఇస్తామని సల్మాన్ ప్రగల్భాలు పలికారు. అటు పీసీబీ మాజీలు కూడా ఇది తమకు ప్రతిష్టాత్మకమైన పోరాటమని, మైదానంలో టీమిండియాను ఎదుర్కోవడానికి పక్కా వ్యూహాలు సిద్ధం చేశామని చెప్తున్నారు.

అయితే, చారిత్రక గణాంకాలను పరిశీలిస్తే, భారత్, పాకిస్థాన్ జట్లు ఇప్పటివరకు 16 అంతర్జాతీయ టీ20 మ్యాచ్‌లలో తలపడగా, అందులో టీమిండియా 13 విజయాలతో తిరుగులేని ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తోంది. పాక్ కేవలం మూడు సార్లు మాత్రమే గెలిచింది. ముఖ్యంగా ప్రపంచకప్ వేదికలపై భారత్ ఆధిపత్యం స్పష్టంగా కనిపిస్తోంది. ఎనిమిది మ్యాచ్‌లలో భారత ఏడుసార్లు విజయకేతనం ఎగురవేయగా, పాక్ ఒకే ఒక్కసారి విజయం సాధించింది. ఈ రికార్డులు భారత జట్టు ఆత్మవిశ్వాసాన్ని రెట్టింపు చేస్తూ ఉండగా, పాక్ జట్టుపై ఒత్తిడిని పెంచుతున్నాయి. సల్మాన్ అలీ అఘా చేసిన వ్యాఖ్యలు ఆ జట్టుపై అదనపు ఒత్తిడిని పెంచే అవకాశం ఉంది. 2026 వరల్డ్ కప్ వేటలో ఈ మ్యాచ్ ఇరు జట్లకు అత్యంత కీలకం కానుంది. కొలంబో స్టేడియం అభిమానుల కోలాహలంతో నిండిపోనుండగా, సల్మాన్ అలీ అఘా చెప్పినట్లుగా పాక్ కొత్త చరిత్ర సృష్టిస్తుందా లేక సూర్యకుమార్ సేన తన రికార్డును పదిలపరుచుకుంటుందా అన్నది సర్వత్రా ఆసక్తి రేకిస్తోంది.




## అల్లుడి నోట్లో శనిలా..

భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) 2025-2026 సీజన్‌కు ప్రకటించిన సెంట్రల్ కాంట్రాక్ట్ లిస్టులో అనేక కీలక మార్పులు చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. యువ వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ ఇషాన్ కిషన్‌కు ఈసారి ఊహించని షాక్ తగిలింది. గత సైకిల్‌లో కాంట్రాక్ట్ పొందిన ఇషాన్.. తాజాగా ప్రకటించిన జాబితాలో చోటు దక్కించుకోలేకపోయాడు. దేశవాళీ క్రికెట్‌లో అద్భుత ప్రదర్శన చేసి టీ20 ప్రపంచకప్ జట్టులోకి తిరిగి వచ్చినప్పటికీ, గత ఏడాది కాలంలో ఒక్క అంతర్జాతీయ మ్యాచ్ కూడా ఆడకపోవడమే అతను కాంట్రాక్ట్ కోల్పోవడానికి ప్రధాన కారణంగా బీసీసీఐ వర్గాలు వెల్లడించాయి. ఈసారి బీసీసీఐ మొత్తం 30 మంది పురుషులు, 21 మంది మహిళా క్రికెటర్లకు వార్షిక రిటైనర్లను మంజూరు చేసింది. ఈసారి గ్రేడింగ్ విధానంలో కూడా మార్పులు చోటుచేసుకున్న విషయం విదితమే. గతంలో ఉన్న ఏ ప్లస్ గ్రేడ్‌ను పూర్తిగా తొలగించి, ఆటగాళ్లను గ్రూప్ ఏ, బీ, సీలుగా వర్గీకరించింది.

ముఖ్యమైన అవుట్‌లైనర్లు, కారణాలు:

ఇషాన్ కిషన్: దేశవాళీ టోర్నమెంట్లలో మంచి ఫామ్‌ను కనబరిచినప్పటికీ, ఒక సంవత్సరం పాటు అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడకపోవడం అతని కాంట్రాక్ట్ కోల్పోవడానికి ముఖ్య కారణం.

మహమ్మద్ షమీ: ఇషాన్ కిషన్‌తో పాటు సీనియర్ పేసర్ మహమ్మద్ షమీ పేరు కూడా ఈ జాబితాలో కనిపించకపోవడం విశ్లేషకులను షాక్‌కు గురిచేసింది. గాయాల కారణంగా ఎక్కువ కాలం జట్టుకు దూరంగా ఉండటంతో,బీసీసీఐ భవిష్యత్ ప్రణాళికల్లో అతనికి ప్రాధాన్యం తగ్గినట్లు తెలుస్తోంది. ఇది సెలెక్టర్లు అతనికి భవిష్యత్ జట్టులో స్థానం లేదనే సంకేతంగా భావిస్తున్నారు.

ఇతర ఆటగాళ్లు: సర్ఫరాజ్ ఖాన్, రజత్ పాటిదార్, ముఖేష్ కుమార్‌లు కూడా ఈ ఏడాది సెంట్రల్ కాంట్రాక్ట్‌లో చోటు కోల్పోయారు.

గ్రేడింగ్‌లో ప్రముఖ మార్పులు:

విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ: సీనియర్ ఆటగాళ్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలను గ్రూప్ బీలో ఉంచడం మరో ముఖ్య పరిణామం. టెస్టులు, టీ20లకు పరిమితం కావడంతో, వారు కేవలం ఒక ఫార్మాట్ ఆటగాళ్లుగా మారడం వల్ల టాప్ గ్రేడ్‌కు అర్హత కోల్పోయినట్లు తెలుస్తోంది.

శుభ్‌మాన్ గిల్: శుభ్‌మాన్ గిల్ తొలిసారిగా గ్రూప్ ఏలోకి ప్రవేశించాడు. రెండు ఫార్మాట్‌ల కెప్టెన్‌గా కొనసాగుతున్న గిల్‌తో పాటు జస్ప్రీత్ బుమ్రా, రవీంద్ర జడేజాలు టాప్ గ్రేడ్‌లో కొనసాగుతున్నారు.

జాబితా కుదింపు: ఈసారి పురుషుల జాబితాను గత 34 మంది నుంచి 30 మందికి తగ్గించారు.

కొత్తగా వచ్చింది: సాయి సుదర్శన్ ఈ జాబితాలో కొత్తగా చోటు దక్కించుకున్న ఏకైక ఆటగాడు కావడం విశేషం.

బీసీసీఐ ఈ నిర్ణయాల ద్వారా ఆటగాళ్ల ఫామ్, ఫిట్‌నెస్, అంతర్జాతీయ మ్యాచ్‌లలో భాగస్వామ్యం, భవిష్యత్ ప్రణాళికలకు ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టమవుతోంది.



Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at H No: 21-119, West Ibrahimpatnam, Krishna, Andhra Pradesh - 521456. . Editor. Katikala Vara Prasad. RNI- 2015/62250, Reg No: APTEL/25/A2844. Ph:9849707349 email:kvp6858@gmail.com